తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
2 ఫిబ్రవరి 2026
పేజీలు : 08

# కాలుష్యం అంచున చిత్తడి నేలలు

- దెబ్బ తింటున్న జీవవైవిధ్యం
- కనుమరుగు అవుతున్న జంతు, వృక్ష, పక్షుల ఆవాసాలు

*నీటికి నెలవులుగా, జీవవైవిధ్యానికి పట్టుకొమ్మలుగా ఉంటూ వివిధ రకాల పక్షులు, జంతువులు, వృక్ష జాతులకు ఆశ్రయం కల్పిస్తున్న చిత్తడి నేలలు నేడు కాలుష్యంబారిన పడి కనుమరుగు అవుతున్నాయి. ఫలితంగా చిత్తడి నేలలపై ఆధారపడి జీవించే జంతు,వృక్ష,పక్షి సంపద ఆవాసాలు క్రమంగా కనిపించకుండా పోతున్నాయి. నేడు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..*



**- ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** జిల్లాలో చిత్తడి నేలల గురించి ప్రతీ ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉంది. చిత్తడి నేలలు జీవవైవిధ్యానికి పట్టు కొమ్మల్లాంటివి. ఇవి ఎక్కువగా చెరువుల అంచులప్రాంతాలు, అదే విధంగా వాగుల అంచులో ఏర్పడే బురద బూముల వద్ద ఈ నేలలు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా ఇవి భూగర్భ జలాలను పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఎన్నో రకాల వృక్ష జాతులు కలిగి ఉండడమే కాకుండా ఎన్నో రకాల పక్షి జాతులు ఈ చిత్తడి నేల చెట్లమధ్య తమ ఆవాసాలను ఏర్పరచుకుని జీవిస్తుంటాయి. అంతే కాదు ప్రతీ సంవత్సరం ఈప్రాంతాలకు వలస పక్షులు పెద్ద మొత్తంలో వలస వస్తుంటాయి. నీటిలో ఉండే నాచు, వివిధ రకాల చేపలతో పాటు వాటికి కావలసిన ఆహారం ఈ చిత్తడి నేలల్లో పుష్కలంగా లభించడమే కారణం. కొన్ని మాసాలపాటు ఇక్కడే ఉండి తిరిగి వాటి గమ్యస్థానాలకు వెళ్ళి పోతాయి. ఈ నేలలు ఎక్కువగా బురదతో కూడుకుని ఉండడం కారణంగా ఆహారం కోసం ఎన్నో రకాల పక్షి రాజాలు వీటిపై ఆధారపడి జీవిస్తూ ఉండడం విశేషంగా చెప్పవచ్చు. అలాగే కొన్ని రకాల జంతువులు కూడా ఈ ప్రాంతాల వద్ద ఆహారం కోసం సంచరిస్తుంటాయి. కానీ ఇవి క్రమంగా కనిపించకుండా కనుమరుగు అయ్యే దశకు చేరుకున్నాయి. కారణం రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం. దీని ధాటికి చిత్తడి నేలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిపోతుంది. కాలుష్యం కాటు ఒక వైపు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులవల్ల క్రమంగా ఎండిపోతున్నాయి. ఫలితంగా ఈ చిత్తడి నేలలపై ఆధారపడి జీవించే వివిధ రకాల పక్షులు, జంతువులు అంతరించి పోతున్నాయి.దీని కారణంగా జీవవైవిధ్యానికి తీరని నష్టం వాటిల్లుతుంది. ఈ చిత్తడి నేలలను కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. జిల్లాలో అపారమైన చిత్తడి నేలలు కలిగి ఉన్నాయి. ఈ మధ్యనే జిల్లా అటవీ శాఖ ఆద్వర్యంలో కొన్ని చిత్తడి నేలలను గుర్తించి వాటి ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టే పనిలో నిమగ్నమయ్యారు.



# డియోమాలిని అధిరోహణ

- యశ్వంత్ నాయక్ సాహసం!

**మరిపెడ, ఫిబ్రవరి 01(జనంసాక్షి):** మరిపెడ మండలంలోని భూక్యతండ గ్రామపంచాయతీకి చెందిన పర్వతారోహకుడు భూక్య. యశ్వంత్ నాయక్ జనవరి 30వ తేదీన ఒడిశాలోని డియోమాలిని(1672 మీటర్లు) పర్వతాన్ని అధిరోహించాడు. ఈ సందర్భంగా చరవాణిలో యశ్వంత్ నాయక్ మాట్లాడారు. భారతదేశంలోని 28 రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను, ఏడు శిఖరాలను అధిరోహించాలనే తన లక్ష్యంలో మరో ముఖ్యమైన మైలురాయిని తెలిపారు. భారతీయ యువతలో సాహస క్రీడలు, శారీరక దృఢత్వం, మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఎత్తైన పర్వతారోహణ ప్రచారంలో భాగంగా డియోమాలి యాత్ర ఉందన్నారు.ఈ విజయంతో, యశ్వంత్ అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, అస్సాం, రాజస్థాన్ మరియు ఒడిశాలోని ఎత్తైన శిఖరాలనుఅధిరోహించానాని, 28 స్టేట్స్ హై పాయింట్స్ ఛాలెంజ్‌ను మిగతా 7లో..

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష

- రాబోయే రోజుల్లో పూర్తిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తాం
- రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం.ప్రభాకర్



**మరిపెడ, ఫిబ్రవరి 01(జనంసాక్షి):** తెలంగాణరాష్ట్ర ప్రజలకు గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలే మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అభ్యర్థులనిగెలిపిస్తాయని, అవేమాకుశ్రీరామరక్ష అని, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్అన్నారు. ఆది వారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు. రామచంద్రు నాయక్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు రాజకీయాలకతీతంగా ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో తెల్ల రేషన్ కార్డు దారులకు దుడ్డు బియ్యం పంపిణీ చేయడంతో మధ్యదళారులనే లబ్ధిపొందారన్నారు. ప్రజాపాలనే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. సర్పంచ్ ఎన్నికల మాదిరిగానే! మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. కార్యకర్తలు మనస్పర్థలు లేకుండా నాయకులందరూ సమన్వయంతో పనిచేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా మన రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను ప్రతి కార్యకర్త శిరసా వహించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఆధిపత్యం పోరు కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకులు ఉన్నందునే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అవినీతి రహిత రాజ్యం కొరకు ప్రభుత్వంపాటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలతో యువతకు ఉపాధి కల్పించామనితెలిపారు. ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్య. ఉమా, మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులువి.యుగంధర్ రెడ్డి, పి.రఘువీరారెడ్డి, ఎస్కే.తాజుద్దీన్, కే.రవీందర్ రెడ్డి, పి.రామ్లాల్,జి. అంబరీష, ఐలమల్లు, రవి నాయక్, బిక్కు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండమే

- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ను సిట్టు పేరుతో విచారించడం దుర్మార్గం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 01 (జనం సాక్షి) :** తెలంగాణ తెచ్చిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ అగ్ని గుండమే అని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కెసిఆర్ సిట్టు విచారణలో భాగంగా స్టేషన్ ఘన పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ విగ్రహం వద్ద నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. నిరసన ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరై నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీఅనంతరం బస్టాండ్ ముందుగలఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పోచంపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కేసీఆర్ ని ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టాలని చూసిన, ప్రజలు గుండెల్లో తుడిపి వేయాలని చూసిన ప్రజలు మర్చిపోరని,నీవు బెదిరింపులకు పాల్పడి కెసిఆర్ పైన, కేటీఆర్ పైన,హరీష్ రావు పైన ఎన్ని నోటీసులు ఇచ్చిన అదిరిపోము, బెదిరిపోమని కెసిఆర్ ని టచ్ చేయాలని చూస్తున్నావ్ కేసిఆర్ ని టచ్ చేస్తే తెలంగాణ రాష్ట్రం నిరసన సెగతో బగ్గు మంటుందని అన్నారు.రేవంత్ రెడ్డి కక్షపూరి త చర్యకుపాల్పడుతున్నాడు,తెలంగాణతెచ్చుడో కేసీఆర్ సచ్చుడో మిగతా 7లో..

## మృతురాలి కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు

**ఆర్థిక సహాయంగా రూ.11 వేల 800 నగదు, 60 కిలోల బియ్యం అందజేత**



చెన్నారావుపేట, ఫిబ్రవరి 1 ( జనం సాక్షి): మృతురాలి కుటుంబానికి అక్కల్ చెడ కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. ఇటీవల సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గుంటి వెంకటమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా ఆమె సోదరుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం భద్రయ్య అంత్యక్రియలు నిర్వహించారు .వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ 60 కిలోల బియ్యం అందించగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి రూ. 11 వేల 800 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోనగిరి స్వామి, లావుడ్య వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనగిరి సారయ్య, బాదావత్ పెద్ద వీరు, వీరు నాయక్, పెద్దమ్మల రాజేందర్, బాదావత్ చందర్, మహిళ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షురాలు చిలుక రామక్క, వార్డు సభ్యులు ఒంటరి రాజు, తూటి రాణి చిన్న శ్రీను, ఇస్లావత్ స్వరూప వీరు, బాదావత్ సురేష్, మాలోత్ పద్మ బీమా నాయక్, మాలోత్ బాలాజీ నాయక్, ఈర్ల శ్రీను, ముత్యం లక్ష్మణ్, తేజావత్ భద్రు, షేక్ ఖయాజ్, తేజావత్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం కల్పించండి

**జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి పిలుపు**




పరకాల, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):అవినీతి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను తరిమికొట్టి పరకాల అభివృద్ధికి బీజేపీకి అవకాశం ఇవ్వాలని బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే వ్యాపార ధోరణితో వ్యవహరిస్తూ భూ దందాలకు పాల్పడ్డారని, పరకాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. అలాగే ప్రస్తుత ఎమ్మెల్యేకు పరకాలతో ఎలాంటి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ అభివృద్ధిపై నిర్లక్ష్యం వహిస్తునారని విమర్శించారు. పరకాల అభివృద్ధి జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ చైర్మన్ గెలుపే ఏకైక మార్గం అని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త 100 మంది సైనికుల్లా పని చేసి బీజేపీ చైర్మన్‌ను గెలిపించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం బీజేపీకి ఉందని తెలిపారు. అవినీతి పార్టీలకు చెక్ పెట్టి బీజేపీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్, మేగనాథ్,సంద్ర మధు, ఎర్ర రామన్న, కూతురు రాజు, పరకాల ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, నాయకులు మార్త రాజభద్రయ్య, కొలనుపాక భద్రయ్య, బెజ్జిగి పూర్ణాచారి, సిరంగి సతీష్, బాసాని సోమరాజు, కుక్కల విజయ్, నారాయణదాసు, మేకల రాజవీరు, భాస్కరాచారి, పాలకుర్తి తిరుపతి, దంచనాల కిరణ్, ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్, గిరి, మెంతుల సురేష్, పిట్ట కిషోర్, పైండ్ల రంజిత్, సాదా మధుకర్, కృపాకర్ రెడ్డి, దుబాసి కృష్ణ ప్రసాద్, ఉడుత చిరంజీవి, సదా రాణి, వెలిశెట్టి శారద, పుల్ల రాజు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రతి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటా**

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**బొద్దుగొండ సర్పంచ్ బండ కృష్ణ**



గూడూరు,ఫిబ్రవరి01(జనంసాక్షి):ఇటీవల అనారోగ్యంతో గూడూరు మండలం బొద్దుగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లన్నగూడెంకు చెందిన కల్తీ వెంకటస్వామి మృతి చెందాగా ఆదివారం బొద్దుగొండ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఆత్మకు శాంతి కలగాలని వేడుకొన్నారు.అనంతరం కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యంతో పాటు 3016రూ,,లు. ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడవద్దని,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,గ్రామ పరిధిలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామ పంచాయతీ ప్రజలకు ఎల్లా వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు సర్పంచ్ బండ కృష్ణ కు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మోదుగు శ్రీకాంత్,గజ్జి మహేష్, దుస్సా వెంకన్న,పగడాల కట్టయ్య,అప్పల బిక్షం,చిక్కుల సారయ్య,గుగులోత్ అజయ్ కుమార్,బండ బద్రి,ఈసం బాలకృష్ణ,ఈసం నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**గూడూరు,కొత్తగూడ,గంగారం,సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి నక్క సైదులు**



గూడూరు,ఫిబ్రవరి01(జనంసాక్షి):రైతులసమస్యలను పరిష్కరిం చడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని గూడూరు,కొత్తగూడ, గంగారం సిపిఎం కమిటీ సభ్యులు నక్క సైదులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సమావేశం మన్యం మల్లేష్ ఆధ్వర్యంలో జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా సైదులు హాజరై మాట్లాడుతూ సాదా బైనామ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కారిస్తామని చెప్పి సంవత్సరాలు గడిచిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే అందించాలని అన్నారు.గూడూరు మండలంలో సుమారు 2500 మంది రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వం అధికారులు నేటికీ ఎలాంటి పరిష్కారం చూపలేదని, ప్రస్తుత ప్రభుత్వం ధరణిని రద్దుచేసి భూభారతం తీసుకురావడం జరిగిందని ,ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నటువంటి ఆరు లక్షల మంది రైతుల దరఖాస్తులు ఇప్పటికి ప్రభుత్వం పరిష్కరించలేదని అన్నారు.ప్రభుత్వాలు మారిన రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు విమర్శించారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కురుకపోతున్నారని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సాదా బైనామ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేయాలనీ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గొల్లపల్లి కృష్ణ, మల్లేశం ,వీరన్న,లక్ష్మి,నరేష్, సురాంబా,వెంకటేశ్వర్లు,పావని తదితరులు పాల్గొన్నారు.

# నెన్నెలలో బిఆర్ఎస్ నిరసన



బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, (జనంసాక్షి) బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను సిట్ విచారణకు పిలవడంపై పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కెసిఆర్ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పై దుమ్మెత్తి పోయడమే ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. రాజకీయంగా దెబ్బతీయడం కోసమే కెసిఆర్ ను నిరాధారమైన కేసుల్లో ఇరికించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న దురుద్దేశంతోనే సీఎం రేవంత్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కెసిఆర్ పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పంజాల విద్యాసాగర్ గౌడ్, నెన్నెల సర్పంచ్ ఇబ్రహీం, మన్నెగూడెం సర్పంచ్ బానోత్ మధుకర్, నెన్నెల ఉప సర్పంచ్ కీసరి సంతోష్, నాయకులు పూదరి అంజన్న గౌడ్, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**పిడీఎస్యూ డిమాండ్**




బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, (జనంసాక్షి )విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘం ఎన్నికలను నిర్వహించాలని పిడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలన్నారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థుల హక్కులు, సంక్షేమం, అకాడమిక్ సమస్యల పరిష్కారానికి విద్యార్థి సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విశ్వవిద్యాలయాల్లో పారదర్శకంగా, న్యాయంగా, శాంతియుత వాతావరణంలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు జరగకపోవడం వల్ల విద్యార్థుల సమస్యలకు పరిష్కారం లేకుండా పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఎన్నికలు నిర్వహించక పోవడం దారుణం అన్నారు. విశ్వవిద్యాలయాలలో వెంటనే విద్యార్థి సంఘాల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. విద్యార్థి సంఘాలా ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా లింగ, కుల, మత భేదాలు లేకుండా ప్రతి విద్యార్థికి సమాన అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికల సమయంలో భద్రత, క్రమశిక్షణ పాటించేందుకు అవసరమైన చర్యలు తీసుకోని విద్యార్థులకు తమ నాయకులను తామే ఎన్నుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్లో ఈనెల 3న నిర్వహించే ఈ రౌంటేబుల్ సమావేశానికి విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సాయి, శ్రవణ్, రాజు, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**కాంగ్రెస్ 4 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జలకం శ్రీనివాస్**

**తొర్రూరు, ఫిబ్రవరి 1 (జనం సాక్షి)** : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ 4 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జలకం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం 4 వ వార్డులో జలకం శ్రీనివాస్ ఇంటింట ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపిస్తే పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. తొర్రూరు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నానని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తమ సేవలు అందించడం జరిగిందన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో 4 వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచామని,తనను ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. సీనియర్ లీడర్ గా,ఈ వార్డు ప్రజలకు సుపరిచితులమని,వార్డులోని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సంక్షేమ పథకాలు అందేలా, సిసి రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి. కల్వకులను సురేందర్ రాజు. మాచర్ల ప్రభాకర్. చెవిటి సధాకర్. సోమిరెడ్డి వల్లపు కుమార్. నరసింహులు మల్లారెడ్డి. జలగం నాగయ్య. జలకం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# రహమత్ నగర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**డిసిసి అధ్యక్షులు అయూబ్ కు సన్మాన కార్యక్రమం**



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 01 (జనం సాక్షి)** వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 43వ డివిజన్ రహమత్ నగర్ జయశంకర్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం కాలనీవాసులు ఏర్పాటుచేసిన వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు అయూబ్ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రెహమత్ నగర్ జయశంకర్ కాలనీ వాసుల కోరిక మేరకు స్మశాన వాటిక, కబరస్తాన్ కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా అప్పటికప్పుడు సంబంధిత ఎమ్మార్వో కు ఫోన్ చేసి సమస్య పరిష్కారానికి పూనుకున్నారు. అదేవిధంగా కాలనీలో ఉన్న రోడ్లు మోరీల సమస్యలు తోపాటు హైమాస్ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఐరన్ విద్యుత్ స్తంభాలు తీసేసి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు పాటుపడతానన్నారు. వరంగల్ డిసిసి అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. రహమత్ నగర్, జయశంకర్ కాలనీ ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తానని కూడా తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే నాగరాజు తోపాటు డిసిసి అధ్యక్షులు అయూబ్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో కాలనీల అధ్యక్షులు పాక వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎండి రఫిక్, కోశాధికారి మహబూబ్ జానీ, ఇషాక్ , షేక్ అలీ, మహబూబ్ , యాకూబ్ సలీం రఫీ, యూసఫ్, మసూద్ తో టవక్కల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఎంఏ జబ్బార్, కార్పొరేటర్ అరుణ విక్టర్, కాంగ్రెస్ నాయకులు నక్క కొమురెల్లి యాదవ్, చింతా ప్రకాష్, మన్నె బాబురావు, కరాటే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులు కక్ష రాజకీయాలకు పరాకాష్ట

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**నడికూడ, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, ఆదివారం రోజున పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయిన కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు.తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన ఆరోపించారు.రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేని సీఎం అనుముల రేవంత్ రెడ్డి , పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాన్ని అణిచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. సిట్ నోటీసులు చట్ట పరమైనవి కావని, పూర్తిగా రాజకీయ ప్రేరణతో కూడినవేనని స్పష్టం చేశారు.కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సహించరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భీమన్న జాతర ముస్తాబైన ఆలయం



**లక్ష్మణ చందా, ఫిబ్రవరి 1, (జనం సాక్షి ),** మండలంలోని రాచాపూర్, వడ్యాల్ గ్రామాలలో సోమవారం రోజున భీమన్న జాతర జరగనుంది. గత వారం రోజుల నుండి భీమన్న దేవున్ని గుట్టపై నుండి ఊరిలోకి తీసుకువచ్చి ఆదివారం గంగ స్నానానికి వెళ్లి తర్వాత ఈరోజు భీమన్న గుడి వద్ద దేవుని జాతర అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఈ పండుగను విజయవంతం చేయనున్నారు. భక్తుల కోరికలు తీర్చే భీమన్న స్వామిని భక్తులందరూ అధిక సంఖ్యలో కొలుస్తారని పెద్దలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సభ్యులు మరియు మహిళలు, భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

# ఆపదలో ఉన్న సర్పంచ్‌కి అపన్న హస్తం



**నేరడిగొండ ఫిబ్రవరి1(జనంసాక్షి):**మండలంలోని కోరటికల్ గ్రామ సర్పంచ్ గత రెండు రోజుల క్రితం ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పక్కటెముకలు వీరగగా ఆసుపత్రిలో పెద్ద సర్జరీ చేయించుకోలేని ఆర్థిక స్తోమతతో ఉన్న కుటుంబ సభ్యులు అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యుల దయనీయమైన పరిస్థితిని ఆలోచించి మండలంలోని సామాజిక కార్యకర్తలు జాదవ్ మహేందర్ రాథోడ్ సందీప్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మానవత హృదయలు తలో కొంత ఆర్థిక సహాయంగా రూ. 68500,అలాగే బాబుజి నాయక్ టీచర్5000,అత్రం జలపతిరావు,40000 రూపాయలను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు ఆస్పత్రిలో అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పౌర సమాజం చేసిన సహాయం మరువలేనిదని కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పరిస్థితిని ఇంకా విషమ పరిస్థితుల్లోనే ఉంన్నందున మండలంలోని జిల్లాలోని దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని అయన కుటుంబ సభ్యులు ప్రాదేయపడుతున్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత**



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1 ( జనం సాక్షి):** చెన్నారావుపేట గ్రామానికి చెందిన శ్రీరామ రైతు సంఘం సభ్యుడు ఎదుర బోయిన వీరన్న గుండెపోటుతో మరణించాడు. ఆదివారం శ్రీరామ రైతు సంఘం అధ్యక్షులు పర్శ కుమార స్వామి ఆయన మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం సంఘం తరపున దహన సంస్కారాలు ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సభ్యులు కుండె కుమారస్వామి, మండల మల్లయ్య, బోనగాల రమేష్, ఎదురబోయిన సతీష్, లక్క ఇంద్రయ్య, బండి ఉపేందర్, దొంతి సతీష్, ముంజ సుధాకర్, మంద రమేష్, అడుప సత్తయ్య, పర్శ చిన్న కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పొన్న రవి**



**స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 01 ( జనం సాక్షి ) :**ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు ను అన్నివిధాల అభి వృద్ధి చేసి చూపిస్తానని 18 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పొన్న రవి కోరారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం పొన్న రవి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందజేస్తూ, ప్రజాల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు వార్డులోని ప్రతి ఇంటికి అందే లా కృషి చేస్తానన్నారు. వార్డులోని ప్రజలందరూ తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి స్వామి నాయక్,కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్నకు కోడె మొక్కు చెల్లించిన ఎమ్మెల్సీ బసవరాజు దంపతులు



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 01(జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో కొలువైన శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవిని వరంగల్ ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. విశేషమైన వీరభద్రుని రోజు పౌర్ణమి సందర్భంగా ఆలయానికి వచ్చిన వారు స్వామివారికి మొక్కిన మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా కొత్తకొండ వీరన్నకు కోడె మొక్కును చెల్లించి, గుమ్మడికాయను తలపై పెట్టుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.అనంతరం గుమ్మడికాయ సమర్పణతో పాటు కోరమీశాన్ని స్వామివారికి అర్పించారు. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య దంపతులు ఆలయానికి వస్తున్న సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి. కిషన్ రావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు ఘనంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం తీర్థప్రసాద వితరణ చేసి,దేవస్థానం తరపున శేషవస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వాదాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవాలయ ప్రధాన అర్చకులు మొగిలిపాలెం రాంబాబు,గుడ్ల శ్రీకాంత్,తాటికొండ వీరభద్రయ్య, అర్చకులు కంచన పెల్లి శరత్ చంద్ర తదితరులు పాల్గొని ఎమ్మెల్సీ దంపతులకు వేద ఆశీర్వాదాలు అందజేశారు.

# మల్హర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**మల్హర్,ఫిబ్రవరి01(జనంసాక్షి)**తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు అక్రమ కేసులో సిట్ నోటీసులు జరిచేసి విచారణ సందర్బంగా మంథని నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ శ్రేణులు నిరసన గా ధర్నా చేశారు. దిష్టి బొమ్మ దగ్ధం చేయకుండా పోలీస్ లు అడ్డుకున్నారు అని తెలిపారు.రాజకీయ కక్ష్య తోనే నోటీసులు జరిచేశారని,కే సి ఆర్ కు సిట్ నోటీసుల పై మాలహర్ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ అధ్యక్షులు జాగిరి హరీష్, గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 వరకు పోలీసు యాక్ట్ అమలు

## ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుండి 28 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల వద్ద ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా లేదా ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకూడదని హెచ్చరించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులు లేదా రాజకీయ పార్టీలను కించపరిచే వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో అటువంటి పోస్టులు పెట్టినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు సిట్ నోటీసులు:బీఆర్ఎస్ మండల శాఖ ఆగ్రహం



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 01(జనం సాక్షి)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా సిట్ నోటీసులు జారీ చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ తీవ్రంగా ఖండించింది. బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఆరు పథకాలు గోవిందా,,కళ్యాణ లక్ష్మి గోవిందా,,ప్రభుత్వం గోవిందా,,రైతుబంధు గోవిందా అంటూ కాంగ్రెస్ సర్కార్ విధానాలను నిరసిస్తూ హోరెత్తించారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించగా,అక్కడ బందోబస్తుగా ఉన్న ముల్కనూర్‌ఎస్సై రాజు వంగర,ఎస్సై దివ్యతో పాటు పోలీస్ సిబ్బంది అడ్డుకున్నారు.ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ..తెలంగాణ ఆత్మకు మైల పట్టించే ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడిపై సిట్ నోటీసులు జారీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై తుపాకీ గురిపెట్టిన వారే నేడు కేసీఆర్‌పై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్ తెలంగాణను నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం చేస్తోందని ఆరోపించారు. పార్టీకి అతీతంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధమవుతున్నామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్,మాజీ మండల అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ షార్పోధీన్, మాజీ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరపు సదానందం,ఎల్తూరి ధర్నా శ్రీనివాస్,పూల స్వామి,సర్పంచ్ గడ్డ కుమారస్వామి,ఉప సర్పంచ్ మిర్యాల రాణి రాజు,గుడికందుల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు రచ్చ సంపత్,అంబాల చచక్రపాణి,కండే సుధాకర్‌కొమ్ముల రవీందర్‌తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు, అక్రమ కేసు లను ఖండించిన టిఆర్ఎస్ శ్రేణులు



**కాటారం ఫిబ్రవరి 1 (జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు విచారణ కు పిలవడాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకుశాంతియుత నిరసనలో భాగంగా కాటారం మండల కేంద్రంలో ఉదయం ఐదు గంటల నుండి అక్రమ అరెస్ట్ చేసిన కాటారం పోలీస్ శాఖను ఖండించారు. ఈరోజు ప్రతిపక్షాల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ ,సీట్ పేరుట రాజకీయ వికృత క్రీడా ఆడుతున్న రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎలక్షన్ల ముందు ఫోన్ టాపింగ్ కేసు అని చెప్పి మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ను విచారణకు పిలవడం వల్ల బిఆర్ఎస్ పార్టీకి వాళ్ళు ఎంత భయపడుతున్నారో అర్థమవుతుంది .కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా భయపడే పరిస్థితిలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి, మా అధినేత కెసిఆర్ విచారణకు పిలవడం వల్ల క్యాడర్ భయపడుతుందేమో అన్న అపోహలో కాంగ్రెస్ పార్టీ ఉంది. మా నాయకుడు చూడని అక్రమ కేసులు అరెస్టులు కావు ,ఉద్యమ సమయంలో వేల కేసులను చూసిన ఉక్కు గుండె కేసీఆర్ ది ,కెసిఆర్ అంటే ఒక వ్యక్తి కాదు , శక్తి ,అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రేవంత్ రెడ్డికి హితవు పలుకుతున్నాం. రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తారు . అని మున్సిపల్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి సీట్లు రావడం కష్టంగా ఉండి ఇలాంటి పనికిమాలిన చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు రేపు రాబోయే ప్రతి ఎలక్షన్లలో గులాబీ జెండా ఎగరడం ఖాయం.. అక్రమ అరెస్టు చేసిన వారిలో జోడు శ్రీనివాస్, రామిళ్ళ కిరణ్, కాటారం సర్పంచి పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండ గొర్ల బాణేష్, కొండ గొర్ల వెంకటస్వామి, ఊర వెంకటేశ్వరరావు, గాలి సడవలి, గంట సమ్మయ్య,షేక్ మున్వర్, మాణెం రాజబాబు, ఆయిలి రాజబాబు, మేడిగడ్డ దుర్గారావు, బాసాని రవి, చీమల వంశీ, గాజుల విక్రం, కొండపర్తి రవి, జాగరి ఓరల్, జాగిరి మహేష్, పోత సంతోష్, కొండ తిరుపతి, రామిల రాజు, మాదాసు మొండయ్య, వంగల రాజేంద్ర చారి, అజ్మీరా దేవా, గంట శ్రావణ్, దేవేందర్, శంకర్, బందం రాజు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**పరకాల, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):**పరకాల పట్టణ మునిసిపాలిటీలో మొత్తం 22 వార్డులు ఉండగా, అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలుపొందేలా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పరకాల యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్, ఇనగాల యువసేన పట్టణ అధ్యక్షుడు బొచ్చు రాకేష్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన అంటే ఏమిటో ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆయన అన్నారు. ఇదే పాలన మరో ఐదు సంవత్సరాలు కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో మునిసిపాలిటీ చైర్మన్ కుర్చీ ఈసారి ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కైవసం అవుతుందని బొచ్చు రాకేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కార దిశగా పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. మునిసిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. నాయకులు, కార్యకర్తలు, యూత్, మహిళా విభాగాలు అందరూ ఐక్యంగా ముందుకు సాగితే విజయం కాంగ్రెస్ పార్టీదేనని బొచ్చు రాకేష్ అన్నారు. పరకాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి చరిత్రాత్మక విజయం అందిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలి

### మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 1 ( జనం సాక్షి ):** బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీణవంకలో జరిగిన సమ్మక్క సారలక్క జాతరలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి వస్తుంటే కోర్టు ఆదేశాలు ఉన్నాయి మీరు కుటుంబ సభ్యులు మాత్రమే వెళ్ళాలి మిగత వారు వద్దు అన్నందుకే డ్యూటీ లో ఉన్న పోలీసులు అధికారులపై తిరుగపడి ఇష్టం వచ్చినట్లు దురుసుగా మాట్లాడడం పద్ధతి కాదన్నారు.జిల్లా పోలీసు అధికారి సీపీ గౌస్ ఆలంను తుర్కోడు ఆ తురుకోనికి ఏం తెలుసు అని ముస్లీం సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మైనార్టీ సంఘాల తరుపున కోరారు. గతంలో నుండి కౌశిక్ రెడ్డిది నేర చరిత్ర ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశాడన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే గా పోటీ చేసి ఎన్నికల ప్రచారంలో నాకు ఓటు వేయకపోతే నా కుటుంబ సభ్యులు భార్య, కూతురు నేను ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా గెలిచావన్నారు. ఏడాది కింద జిల్లా సమీక్షా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, అధికా రుల ముందు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారుడిని ఒక వీధి రౌడీ వలె నెట్టి వేయటం జరిగిందన్నారు. మళ్ళీ జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో ముస్లిం , మైనార్టీ సమాజాని ఏ మోహం పెట్టుకొని ఓట్లు వేయమని అడుగుతావని ఎద్దేవా చేశారు. వెంటనే ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



# కౌటాల మండలంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**కౌటాల ఫిబ్రవరి 01 జనం సాక్షి** మండల కేంద్రంలోని కొమరం భీం చౌరస్తా వద్ద ప్రధాన రహదారి పై బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా దిష్టి బొమ్మ తగలబెట్టి జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు నిర్వహించకుండా ప్రతిపక్షాలపై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను పక్కదోవ పట్టించేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రధాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిట్ పేర కాలయాపన చేస్తుందన్నారు.రాష్ట్ర హైకోర్టుతో పాటు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోను ఫోన్ ట్యాంపరింగ్ అంశం పరిగణించబడదని వెలువరించిన ఉద్దేశపూర్వకంగా రేవంత్ ప్రభుత్వం బిఆర్ఎస్ పై కక్ష సాధిస్తుందన్నారు 6 గ్యారంటీలు,13 హామీలు, 420 వాగ్దానాలను అమలు చేయడంలో ప్రజా ప్రభుత్వం పేరు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. గత రెండు సంవత్సరాల్లో నాలుగు సార్లు ఇవ్వాల్సిన రైతుబంధు కేవలం ఒకేసారి ఇచ్చి చేతులు దులుపుకుందని తెలిపారు. కొత్తగా ప్రభుత్వం ఇచ్చే పథకాలు పక్కన పెడితే గత ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించడం లేదని విమర్శించారు. బీసీ బందు, మైనార్టీ బందు, దళిత బంధువులను పూర్తిస్థాయిలో నిలిపివేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలపై పోలీసులను ఉసిగొల్పుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క శంకర్, ఉప సర్పంచ్ గోపాల్, మాలి సంఘం నాయకులు వసంత్ రావు, బండి ప్రభాకర్ గౌడ్, శైలజ,వార్డు సభ్యులు, కోనేరు అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలి

### సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, (జనంసాక్షి)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని టీఎస్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజారిటీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే వాదనను పట్టించుకోవడం లేదన్నారు. కార్మిక వ్యతిరేక కోడ్ల వల్ల ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న సంపూర్ణమైన, దారుణమైన దాడి అని అన్నారు. కార్పొరేట్ల సేవలో భాగంగా తేబడిన లేబర్ కోడ్లని అన్నారు. అడవులు, ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించడానికి ఉద్దేశించిన ప్రయత్నాలకు తోడుగా సాగుతోందని ఆరోపించారు. లేబర్ కోడ్ల రద్దుకు ఒత్తిడి చేయడానికి అఖిల భారత కార్మిక వర్గం యొక్క నిరంతర ప్రతిఘటన, వివిధ పోరాట రూపాలలో ఐక్య కార్యాచారణ ఉద్యమాన్ని రూపొందించాలని అన్నారు. ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీఎస్టీయూసీ ప్రధానకార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్, హెచ్ఎంఎస్ నాయకుడు ఎండి వజీయార్, ఐఎఫ్టియు నాయకుడు ఎండి చాంద్ పాషా, టిఎస్యుఎస్ నాయకుడు నీరటి రాజన్న, ఏఐఎఫ్టియు నాయకుడు మేకల పోచన్న, ఎస్జికెఎస్ నాయకుడు అంబాల మహేందర్, టియుసిఐ నాయకుడు గోగర్ల శంకర్ నాయకులు అంజయ్య, బొల్లు మల్లయ్య, టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

### రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు నోటీసులు

**చిట్యాల, ఫిబ్రవరి 01( జనం సాక్షి)** :బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డిదిష్టిబొమ్మను దహనం చేశారు. నల్ల బ్యాడ్జీలను ధరించి బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీచేయడం రాజకీయ కక్షే అని బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ అన్నారు. చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు పిట్టసురేష్ బాబు, ప్రధానకార్యదర్శి మడికొండ రవీంధర్ రావు, మండల యువజన అధ్యక్షుడు తౌటం నవీన్, పట్టణ అధ్యక్షుడు బుర్రశ్రీధర్ గౌడ్, పంద్రాల వీరస్వామి, రమణాచారి, శ్రీనివాస్, కుమారస్వామి, కుమార్, కోడెల నర్సింహా రాములు, బొల్ల చందు, సదానందం, భద్రయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ

### కొయ్యూర్ ఎస్ఐ నరేశ్




**మల్హర్,ఫిబ్రవరి01(జనంసాక్షి)**సామాన్యుడు చేతిలో సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధమని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ అన్నారు.యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ క్యాలెండర్ 2026ను ఆదివారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఎస్-2రాజన్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు పాలనలో పారదర్శకత,జవాబుదారితనం ఉండాలని, అవినీతి నిర్మూలనకు దోహద పడుతుందని,సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్,ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్,మండల సభ్యుడు రాజ సమ్మయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**మహదేవపూర్ :ఫిబ్రవరి 1 (జనం సాక్షి)** .కెసిఆర్ సిటీ విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు పిలుపుమేరకు మహదేవపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. కెసిఆర్ చిట్టి విచారణకు వ్యతిరేకంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తల్లి తెలంగాణ విగ్రహంఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ పై ఎంత పోరాటం చేసిన రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అందించేదాకా మా పోరాటం మీ ప్రభుత్వం పైనే ఉంటుందని కెసిఆర్ పై సిటీ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండే అందుకే పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు. అంన్కకారి ప్రకాష్. సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్. మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు. సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారి గీత. మహదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్. కూర తోట రాకేష్. యూత్ ప్రెసిడెంట్ హలీం.పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు



**గూడూరు,జనవరి01(జనంసాక్షి):**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీకి రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాల పిలుపు మేరకు ఆదివారం గూడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేషనల్ హైవే 365 రహదారిపై నిరసన వ్యక్తం చేసి, రాస్తారోకో నిర్వహించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు.ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్ రావు,చీదురు వెంకన్నఎండీ రహీమ్ పాషా,బోడ కిషన్ కటార్ సింగ్, విజయ్,కాయితోజు దేవేంద్రచారి భూక్య సురేష్, బానోత్ నరసింహా నాయక్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలి

### మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి



**మహబూబాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 01(జనం సాక్షి):** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గానీ కించపరిచే వాఖ్యలు చేయకూడదని మరియు డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నం అయినా చట్టప్రకారం కఠినంగా వ్యవహరించబ డుతుందన్నారు ఏదైనా బెల్ట్ షాపులు నడిపినా, మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మినా, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భగ్గుమన్న బీఆర్ఎస్ నాయకులు

### రాజకీయ కక్షతోనే కేసీఆర్ కు నోటీసులు

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 01 (జనంసాక్షి):** రాజకీయ కక్షతోనే కెసిఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆరోపించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ కు సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగపాణి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు మాట్లాడుతూ ఆధారాలు లేని ఫోన్ టాపింగ్ కేసును తెరపైకి తెచ్చి విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే సిట్ నోటీసుల డ్రామాకు రేవంత్ రెడ్డి తెర లేపిందని విమర్శించారు.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేకే కక్ష సాధింపుల చర్యలకు పాల్పడుతున్నారని ఉద్ఘాటించారు. నోటీసుల పేరుతో కెసిఆర్ ను భయభ్రాంతులకు గురి చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొత్త పెల్లి కోటిలింగా చారి, గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## సిట్ నోటీసులపై భగ్గుమన్న బిఆర్ఎస్

### అడుగడుగున నిరసన జ్వాల.. సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**పెద్దవంగర ఫిబ్రవరి 01(జనం సాక్షి )**ఫోన్ ట్యాపింగ్ పేరుతో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి సిట్ నోటీసులు జారీ చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర నిరసనలకు దిగాయి.ఈ నిరసనలలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఆదేశాల మేరకు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో ఎక్స్ రోడ్ వద్ద ప్రధాన రహదారి నల్లజెండాలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు,యూత్ సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం పనిలో కాదు బడిలో వుండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

### ఆపరేషన్ స్మైల్- 12 ద్వారా 179 మంది చిన్నారులకు విముక్తి




**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 01 (జనం సాక్షి)**చిన్నారులు పనుల్లో కాకుండా బడి వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన 'ఆపరేషన్ స్మైల్-12' కార్యక్రమంలో ద్వారా మొత్తం 179 మంది చిన్నారులకు చాకిరీ నుండి విముక్తి అయినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ 12వ విడత లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత 31 రోజుల పాటు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో తొమ్మిది డివిజన్ల చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాలకు చెందిన బాలల పరిరక్షణ విభాగం , చైల్డ్ హెల్ప్ లైన్, కార్మిక శాఖ కు చెందిన అధికారులు, సిబ్బంది అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బందితో ఏర్పాటు చేసిన తొమ్మిది ప్రత్యేక బృందాలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాలు, షాపులు, ఇటుక తయారీ కేంద్రాల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో తనిఖీ చేపట్టాగా, ఈ తనిఖీల్లో 179 బాల కార్మికులను గుర్తించడం జరిగింది. ఇందులో 150 మంది బాలురు, 29 బాలికలు అలాగే పోలీసులు రక్షించిన చిన్నారుల్లో మధ్యలో చదువు మానేసిన 14మంది చిన్నారులు వున్నారు. వీరిలో బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్ మరియు అస్సాం రాష్ట్రాలకు చెందిన 87 మంది చిన్నారులు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు.అలాగే రక్షించబడిన చిన్నారులను ఆయా జిల్లాలకు చెందిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ముందు హాజరు పరిచి, పిల్లలకు మరియు వారు తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, వారికి అప్పగించడమైంది. ప్రధానంగా చిన్నారులతో పనులు చేయించుకున్నందుకు యజమానులపై 51 కేసులు నమోదు కాగా, కార్మిక శాఖ చేత 53 ఐ. ఆర్ నమోదు అయ్యాయి. మరో 61 మంది చిన్నారులపై పోలీసులు దృష్టి పెట్టేందుకు స్థానిక పోలీస్ స్టేషన్లలో చిన్నారుల వివరాలను అందజేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చిన్నారుల బాల్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,చిన్నారుల హక్కులను కాపాడటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఎవరైనా బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే వారిపై ఖండించిన తప్పవని, బాల కార్మిక వ్యవస్థ రహితం కమిషనరేటే మనందరి లక్ష్యమని సీపీ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ 12 విడత విజయవంతంగా పూర్తి చేయడంలో ప్రతిభగైన వచ్చినా అడిషనల్ డీసీపీ,వరంగల్ కమిషనరేట్ స్పెషల్ జువైనెల్ పోలీస్ అధికారి ఎన్. రవి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఇన్స్ స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , లేబర్, మరియు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లతో పాటు షేర్, స్కోప్, ఎఫ్ఎం ఎంఎస్ఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థలు,చైల్డ్ లైన్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు.

## వైభవంగా గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 01(జనంసాక్షి):** మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం సదరు భీమన్న ఆలయం వద్ద మొదలైన జాతర ఆదివారం పెద్ద పట్నంతో మైసమ్మ అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించారు. ఆదివాసి సాంప్రదాయ పద్ధతిలో మహిళలు నృత్యాలు, తప్పెటగూళ్ళు, లక్ష్మీదేవర వేషంలో ఖిల్లా పై భాగంలో ఉన్న మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఖిల్లా క్రింది బాగాన ఏర్పాటు చేసిన దర్బారులో సంఘం అధ్యక్షుడు పెద్ది భార్గవ్ మాట్లాడుతూ ఖిల్లా ప్రాంతంలో మైసమ్మ తల్లి మహత్యం ఉంది కాబటి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నారని, ప్రభుత్వం స్పందించి భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించాలని కోరారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఖిల్లాలో చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే మంత్రి వివేక్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి పదిహేను కోట్ల రూపాయల నిధులతో కొత్త హంగులతో ఖిల్లాను అభివృద్ధి చేస్తానని ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం వారికి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరలో సేవా సంఘం గౌరవ అధ్యక్షులు లౌడం రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సాంస్కృతిక కార్యదర్శి దుబ్బ రాజయ్య, సత్యనారాయణ, భోజన్న, భీంరావ్, రాములు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



### కిర్గుల్ (బి) ప్రభుత్వ పాఠశాలకు అండగా ఉంటా

### - బెజ్జంకి లక్ష్మారెడ్డి

**బాసర, జనవరి 01 (జనం సాక్షి)** బాసర మండలం తిరుగుల్ (బి) గ్రామానికి చెందిన బెజ్జంకి లక్ష్మారెడ్డి తిరుగుల్ (బి) ప్రభుత్వ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చి పెట్టాలని పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో గత ఆరు సంవత్సరాల నుంచి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తానని అలాగే పాఠశాలలో ఇదివరకే విద్యార్థులకు ఫరెడ్ బ్యాండ్, ఫర్నిచర్, గోడ గడియారాలను ఉచితంగా అందివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇకముందు కూడా పాఠశాలకు అవసరమైన వస్తువులను నాకు తోచిన సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువు అందిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేసి నా వంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోపి, రత్నాకర్, సంబాజీ, సాయి, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండమే

అన్నట్లు తెలంగాణ సాధించినది కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ వస్తేనే నీవు ముఖ్యమంత్రి అయినవు రేవంత్ రెడ్డి, ఇప్పటికే తెలంగాణ ప్రజలు నీ పాలనపై విసిగెత్తి ఉన్నారు, ఎప్పుడు రెండున్నర సంవత్సరాలు గడుస్తుందా ఎప్పుడు కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేసుకుందా మా అని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇక్కడ ఒక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉంటాడు అఫిడవి ట్ లో బిఆర్ఎస్ పార్టీ అని చెప్పుకుంటాడు కాని కాంగ్రెస్ పార్టీలో పని చేస్తాడని, ఇక్కడ నిరసన ర్యాలీ జరుగుతుంటే ఆయన ఎక్కడ ఉన్నాడని, బిఆర్ఎస్ పార్టీలో ఉంటే మాతో నిరసన ర్యాలీ లో పాల్గొనాలి కదా అని పార్టీ మారిన కడియం శ్రీహరిని ఉద్దేశించి మాట్లాడారు. నీ వయసుకు రాజకీయ అనుభవానికి తగ్గట్టుగా మెదులుకొని బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని, మాట్లాడితే బూతులు మాట్లాడుతు న్నావు నీకంటే ఎక్కువ బూతులు మాట్లాడగలం కానీ నీ వయసుకు గౌరవం ఇచ్చి ఊరుకుంటు న్నాం, ప్రతి ఒక్కటి మాకు తెలుసు కానీ వ్యక్తిగ తంగా మేము దిగజార దలుచుకోలేదు, కెసిఆర్ మాకు అలాంటి రాజకీయాలు నేర్పలేదని, శాంతి యుతంగా నిరసన తెలియజేయడం నేర్పించాడ ని,నీలాగా పూటకోరంగు మార్చి పార్టీలు మారడం నేర్పించలేదని అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ పై సిట్టు నోటీసులు ఇచ్చి విచారించడం దుర్మార్గ మైన చర్య అని, భారతదేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించి ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత పంజాబ్ హర్యానా మాదిరిగా తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత, విద్యాలయాల హగ్గగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. సిట్టు అధికారులు 65 సంవత్సరాలు దాటిన వారిని విచారించవలసి వస్తే వారి ఇంటికి వెళ్లి విచారించ వలసిన అవసరంఉందని,రాజ్యాంగం సుప్రీంకోర్టు వారికి కల్పించిన హక్కు అని అన్నారు. రాజ్యాం గాన్ని ఉల్లంఘిస్తున్న సిట్టు అధికారులు, ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, మొదలగు వారిని సిట్టు అధికారులు విచారించడం జరిగింద న్నారు. ఇచ్చిన హామీల ను నెరవేర్చకుండా 420 హామీలను తుంగలోతొక్కి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం, తన గురువు చంద్రబాబు నాయుడుకు సహకరి స్తూ గురుదక్షిణగా తెలంగాణ సంపదను నీళ్లను దోచిపెట్టడానికి కోరుకుంటున్నా రేవంత్ రెడ్డి, తస్మాత్ జాగ్రత్త తెలంగాణ జోలికివచ్చిన తెలంగా ణ ప్రజల జోలికి వచ్చిన ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్,నాయకులు మార పాక రవి, ఆకుల కుమార్, అక్కెనపల్లి బాలరాజు, తాటికొండ సురేష్, మాలోత్ రమేష్ నాయక్, కన కం గణేష్,కుంభం కుమార్, మారపాక మనోహర్, మారేపల్లి ప్రసాద్,ఒగ్గు రాజు, గుండె మల్లేష్, భాగ్యలక్ష్మి,నాగపూరి పావని,జ్యోతి రెడ్డి, జబ్బార్ హీరాసింగ్, రాజన్ బాబు, నీల శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ దగ్ధం చేసే ప్రయత్నం చేయగా ఏసీపీ బీమ్ శర్మ, సిఐ వేణు, ఎస్సైలు వినయ్ కుమార్, రాజేష్ ల ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు.



## ప్రైవేట్ మెడికల్ కార్యవర్గం ఎన్నిక

**సారంగాపూర్, పిబ్రవరి 1(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ప్రైవేట్ మెడికల్స్ నిర్వహిస్తున్న వారు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం 2026 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొత్తపల్లి గంగాధర్, ఉపాధ్యక్షులు దాసరి మల్లేష్, గౌరవ అధ్యక్షులు దండు సాయన్న, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి విలాజి, కోశాధికారి పాల్ది గణేష్, సంయుక్త కార్యదర్శి కామోజీ రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎం సత్యనారాయణ, రాజ వర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీరామోజీ సాయన్నను ఎన్నుకున్నారు.

## జాతరలో ఆరోగ్యశాఖ విశేష సేవలు

**ఆత్మకూర్, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):** అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరలో వైద్య ఆరోగ్యశాఖ విశేష సేవలను అందించిందని హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యే కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులపాటు అవసరమైన భక్తులకు వైద్య సేవలు అందించారు మొత్తం మూడు షిఫ్టులలో 4452 ఔట్ పేషెంట్స్ కి మందులు, 67 మందిని అడ్మిట్ చేసి, గాయపడిన 24 మందికి కుట్లు వేయడం జరిగింది, నలుగురికి కుక్కకాటు, 8 మంది ని ఎంజిఎం కి రెఫర్ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి పర్యవేక్షణలో మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన, అక్కంపేట వైద్యులు డాక్టర్ నర్సింగరావు, డాక్టర్ పుష్పలీల, తొమ్మిది మంది వైద్య బృందంతో కలిసి, డి ఈ ఎం ఓ అశోక్ రెడ్డి, సిహెచ్ఓ మాధవరెడ్డి, హెచ్ఈ ఓ సంపత్, స్టాఫ్ నర్సులు, ఎంపీహెచ్ఏ ఏఎన్ఎంలు ఆశా లు, పారామెడికల్ స్టాప్ 60 మంది బృందంతో నాలుగు చోట్ల క్యాంపుల తో 3200 మందికి వైద్య సేవలు అందించాము .108 వాహనము 24 గంటలు అందుబాటులో ఉండి సకాలంలో స్పందించారు.

## కెసిఆర్ పై రాజకీయ కక్ష సాధింపును సహించబోం !







**ఏటూరునాగారం, ఫిబ్రవరి 01(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర నిర్మాత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) ని ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఎండి ఖాజా పాష నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సప్పిడి రాంనర్సయ్య, తాడూరి రఘు, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ పాషా, కర్రె రవీందర్, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, మాదరి రామయ్య, అల్లి శ్రీనివాస్, ఎక్కడి కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండ, ఫిబ్రవరి 1 ( జనం సాక్షి):** అంబెద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, నల్లజెండాలతో సుమారు 500 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు పోలీసులు సిట్ నోటీసులు జారీ చేయడంపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని నేతలు తెలిపారు. ఈ సందర్భంగా నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడారు.

**పాలకుర్తి. ఫిబ్రవరి 01( జనంసాక్షి) :** సిట్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను వేధింపులకు గురి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బొబ్బల అశోక్ రెడ్డి. కారుపోతుల వేణు. మాచర్ల ఎల్లయ్య. పాము శ్రీనివాస్. సర్పంచులు కమ్మగాని విజయ. బానోత్ మహేందర్. బొడిగె ప్రదీప్ గౌడ్. గణపురం రేణుక



సురేష్. ఎడమ కంటి సతీష్. మామిండ్ల లక్ష్మణ్. బెల్లి సోమయ్య. జిట్టబోయిన రమేష్. యాకూబ్ నాయక్. సురేష్ నాయక్. గాదపాక శ్రీనివాస్. దొంత మల్ల గణేష్. చింతకిది ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేట, ఫిబ్రవరి 1 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని మాందారి పేట జాతీయ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు మద్దతుగా నల్ల జెండాలు, బ్యాడ్జీలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన, ధర్నా, రాస్తారోకో చేయడం జరిగింది.

## ఖిలా వరంగల్ మండల స్థాయి సీఎం కప్ పోటీలు

**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 01 (జనం సాక్షి) :** సీఎం కప్ రెండవ ఎడిషన్ ఖిలా వరంగల్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 03 న వాలీబాల్, కబడ్డీ, యోగ ,04 న ఖో-ఖో,చెస్,కరాటే, అథ్లెటిక్స్ ,ఫుట్ బాల్ క్రీడాంశాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేట మరియు రంగశాయిపేట జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించబడనని ఖిలా వరంగల్ మండల విద్యాశాఖధికారి బి.ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ధ్రువ పత్రం మరియు ఆధార్ కార్డుతో ఉదయం 9 గంటలకు క్రీడాకారులు హాజరుకావాలని తెలిపారు.

## డియోమాలిని అధిరోహణ

పూర్తి చేసే దిశగా తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తున్నానని తెలిపారు. సవాలుతో కూడిన అంతర్జాతీయ, ఎత్తైన యాత్రలను విజయవంతంగా పూర్తి చేశానాని,వాటిలోకిలిమంజారో పర్వతం (టాంజానియా, ఆఫ్రికా) 5,895 మీటర్లు, మౌంట్ ఎల్బ్రస్ (రష్యా, యూరప్) 5,642 మీటర్లు, మౌంట్ కోస్సియుస్కో (ఆస్ట్రేలియా) 2,228 మీటర్లు (7,310అడుగులు), మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (ఈబీసీ) (నేపాల్) 5,364 మీటర్లు, మౌంట్ కాంగ్ యాట్సే2(లడఖ్,భారతదేశం) - 6,250 మీటర్లు, మౌంట్ గోరిచెన్ (అరుణాచల్ ప్రదేశ్, భారతదేశం) - 6,488 మీటర్లు (గోరిచెన్ పర్వతాన్ని విజయవంతంగా పూర్తి చేశానని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఎత్తైన పర్వతాలను అధిరోహించి మన భారతదేశ చరిత్రను, ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్తానని అన్నారు.

## సిట్ పేరుతో కేసీఆర్‌పై విచారణకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో బీఆర్ఎస్ ఆందోళన

### ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు..

**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 1 (జనం సాక్షి):** సిట్ విచారణ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) గారిని విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్‌రావు గారు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, కేసీఆర్‌పై జరుగుతున్న రాజకీయ వేధింపులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను రాజకీయ కక్షతో లక్ష్యంగా చేసుకుని సిట్ విచారణలు చేపడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు బానోత్ రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా నాయకులు జెర్రిపోతుల వెంకన్న, వెంకటాద్రి, మడత వెంకన్న, అశోక్, అంబరీష్, సురేష్, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర సక్సెస్ లో మంత్రి సీతక్క కీలకపాత్ర



### దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీనివాస్

**ములుగు బ్యూరో,ఫిబ్రవరి01(జనం సాక్షి):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన కుంభమేళగా గావించిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ దగ్గర నుండి పర్యవేక్షణ చేస్తూ మునుపు ఎన్నడు లేని విధంగా మేడారంను అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాతరను విజయవంతం చేసిన మన ఆడబిడ్డ సమ్మక్క సారలమ్మ ప్రతిరూపం, దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క కి, జిల్లా కలెక్టర్ దివాకర్ కి,జిల్లా ఎస్పీ కి,పత్రికా మిత్రులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ములుగు జిల్లా దివ్యాంగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశాడు.

## కాంగ్రెస్ 'దిగజారుడు' రాజకీయాలకు నిదర్శనం

**నర్సంపేట ఫిబ్రవరి 1 ( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి నోటీసులు పంపడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలే ఉన్నాయని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు ఇది నిదర్శనం. విచారణ పేరుతో కేసీఆర్‌ను అవమానించడమే లక్ష్యమని మండిపడ్డారు. కుంభకోణాల్లో కూరుకుపోయిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం,వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రోజుకో కొత్త నాటకాలకి తెరలేపుతోందని విమర్శించారు. పాలన కాకుండా రోజుకో చలనచిత్రంలా రాజకీయ డ్రామాలు నడుస్తున్నాయి.